# కోడంత్రికం

కె. సరోజిని

ల్రాది బుధవారం: ఉదయం. ఇంటి యెదుట వంతెనవద్ద బండిఆగింది. ఎవరా? అని బయటకు వెళ్లి చూస్తిని. మాబావగారి పెద్దబ్బాయి వినోద్ తన బిడ్డనెత్తుకొని వస్తున్నాడు. తెల్లని చీర తన స్వచ్ఛతను తెలుపుతుంటే తెల్లగా సన్నంగా ఉన్న అమ్మాయి బండిదిగింది, ఆమె నింపాదిగా నడుస్తూ వస్తూంది. ఆనొక్కులతల, వదులుగా ఉన్నజడ, చిన్నబొట్టు ఆమె ప్రసన్న వదనానికెంతో అందాన్నిచ్చాయి. ఆ ముఖంలోని మందహాసం, ఆ కండ్లలోని కరుణ పవిత్రప్రేమ హృదయాన్ని చూపుతున్నాయి.

ఆమెవచ్చుచున్నది తెలిసిన వెంటనే మాబావగారింట్లో గొడవ ప్రారంభమైంది.- అంతే వంశోద్ధారకుడు; పెద్దకుమారుని ప్రేమపుత్రుడు అయిన చిన్న మనుమడితో కోడలు వచ్చుచున్నందుకు పూర్వుల తంతునడుపుటలోగాదు ఆ గొడవ!- రెండేళ్లక్రితం వినోద్ ప్రేమించి చేసుకున్న పెండ్లి వీరికిష్టంలేదు. అందువల్ల కోడల్ని తీసికొనిరాలేదు. అందుకు కారణం, వీరిహోదాకు తగని సంబంధమని కాదు; కులదోషంకాదు: గౌరవలోపం కాదు: ఆ అమ్మాయి వ్యక్తిదోషంకూడా కాదు. వినోద్ మేనమామ కుమార్తెను వినోద్ కిచ్చి పెండ్లి చేయాలనుకున్నారు, ఆ అమ్మాయిని పెండ్లి చేసికొనక ఈమెను పెండ్లి చేసికొనుటయే కారణము!

వారిని చూచి అసూయ: అహంభావం: ద్వేషంతోనిండిన ఆమనస్సులోని ఆరాటం, మాటలలో కన్పించుతూంటే కోపాన్నంత స్వరంలో మిళితం చేసి ఉన్న అక్కసునంతా వెళ్లగ్రక్కుతూంది తోటికోడలు.

మా బావగారు భార్యనేమీ అనలేక "చెప్పకా చెయ్యకా తీసుకొచ్చావు, మంచిరోజు చూచి తీసుకొని రాలేక పోయావా? అన్నీ ఇలాంటి పనులే చేస్తావు" అన్నారు.

అత్తగారి సూటిపోటు మాటలు, ఆడబిడ్డ మూతి విరుపులు చూచి ఆ అమ్మాయి ముఖం కర్తవ్యాలోచనతో నిండిన మనస్సు, వ్యాకులతను కనబరుస్తున్నది.

వణకే చేతులతో మామగారి పాదములకు నమస్కరించి, అత్తగారి దగ్గరకు వెళ్లేసరికి "నాకెందుకులే!" అంటూ కోడలి చేతిని ప్రక్కకు నెట్టింది అత్త.

ఆ అమ్మాయి మనస్సు పూర్తిగా అశాంతి ఆవరించి "రాబోయే ఆ అత్తవారింటి అవస్థలకిది నాంది అనుకుంటూ నిల్చుంది..... అరగంట గడిచింది; అప్పటివరకు నిల్చున్న భార్యను చూచి వినోద్ "విమలా కూర్చో" అని భార్యతో అని "అమ్మా కూర్చోమనరాదా?" అని తల్లినడిగితే, "ఇప్పటివరకు బండిమీద కూర్చొనే వచ్చిందిగా!" అనే తల్లి జవాబు వినిరగుల్తున్న కోపాన్ని అణచుకుంటూ "కూర్చోమనాలా ఏం కూర్చో!" అని వెళ్లి పోయాడు వినోద్.

"నవ్వుతూ మహాధైర్యవతిలా మంటలో దుమికి, వేడిగాఉంది అయ్యో భరించలేననటం ఏమిటి!" అని మనస్సులో అనుకుని వేడి నిట్టూర్పు విడిచింది విమల.

ఆరోజు గడచింది. తామంతగా అంటున్నా కోడలి ముఖంలోని ప్రశాంతతను చూచి ఆమె

నేమీ అనలేక పోయారు. ఇంతలో అమ్మాయి జ్వరం, అత్తగారి ప్రయాణం వలన ఏమీ అనటానికి ఏమిచెయ్యటానికి వీలుకలుగలేదు. ఇది చూచి "మా అత్త, అందరూ ప్రేమతో చూస్తున్నారు'' అని అమ్మాయి వాళ్లతల్లిదండ్రులకు, బంధువులకు, జాబులు వ్రాయుట; సంతోషాన్ని వెలబుచ్చుతూ తిరుగు జవాబులు రావటం జరిగింది.

రోజులు గడుస్తున్నాయి. విమల ముఖంలోని పూర్వపుమందహాసం ప్రశాంతతమాయమై,ఆందోళన, విచారం తాండవించుచున్నాయి. వెనుకటి పక్షంలోనుండే సంతోషం మాయమైంది; ఈ పక్షం దుఃఖపూరితమైంది; ముందుకింకెలా మారబోతుందో!

అత్తగారి చీదరింపులతో ఆడబిడ్డలు గొణుగుకోవటంతో విమలలో ఈమార్పు కలిగింది.

"సీతా! ఏమిరావు!'' వినోద్ కేకవేశాడు.

''ఏం అంతగట్టిగా పిలుస్తున్నావు! అథార్టీ చెలాయిస్తున్నావేం? దానిమీద ఏంటా అధార్టీ? అందరికీ తలలు తిరుగుతున్నాయి!" ఇంకా ఏమేమో దొర్లి పోయాయి తోడికోడలి వాగ్ధోరణిలో!

సీత - విమల ఆడబిడ్డ- ఏమేమో తిట్టుకుంటున్నది- అదివిన్న వినోద్:

"ఏమే అమ్మా! సీత తిడ్తుందెందుకే? నేను గట్టిగా పిలిస్తే అలాంటి తిట్లా?''

''ఏంతిట్టే పడాలి అదితగును తిట్టుటకు''

"అయితే నేనూ దాన్ని తిట్టుటకు తగుదును'' అన్నాడు వినోద్.

"దాన్ని తిట్టుటకు నీవెవరు?''

''నన్ను తిట్టుట కదెవత్తె?"

"అట్టే పేలకు నా ఎదుట: గట్టిగా మాట్లాడావంటే చూడు! అదితిట్టినా ఏంచేసినా నీవు పడాలి" అని తల్లి మర్దించేసరికి వినోద్ ఇక ఆగలేక

"అది నన్ను గాని ఇంకెవ్వర్ని గాని తిట్టుటకు వీల్లేదు''

"ఎవర్ని తిట్టింది నన్నుగాక''

"అంతా వింటునేవున్నాను ఎప్పు డెప్పుడు? ఎవర్ని ఎవరు తిడ్తున్నారో"

"చెప్పవేం అలా చస్తావు: దాన్ని పడి యేడవట మెందుకు?"

"మొన్న నబ్బాయి దొడ్డికెళ్తే కుక్కతిని ఆ కుక్క కంచంలో పడినందుకు విమల నెందుకు తిట్టింది? విమల అకుక్క బుద్ధివిమాన్పలేదనా? ఇంకా చెప్పాలా మీ అగడం! ఇలాంటి వెన్నో జరిగాయి"

"అనుకున్నాను ఇంతా అవుతుందని; అదే నీకివన్ని చెప్పిందిగా! అనుకున్నాను ఇంకా అవుతుందని: రాత్రి గుసగుసలు విని అప్పుడే అనుకున్నాను అన్నీ చెప్తుందని; యీ ఇంటికి ముప్పొచ్చిందిరా. పెళ్లి చేశారు కదా నీమామ ఉంచి సంరక్షించలేక పోయారు? (రెండేళ్లనుండిఎక్కడున్నదీ అప్పుడే మర్చింది) అసలు తలకాయ ఉండే ఇన్ని లాంఛనాలు జరుపుతున్నారు. పనిపాటలు లేక తిని కూర్చుంటే ఎన్ని కబుర్లయినా చెప్తుంది."

"అవును తిని కూర్చుంది మీరుచెప్పిన పని చెయ్యలే? మొన్నబియ్యం అన్నీ విసిరించలేదా?"

"అదిగోనే పెద్దమ్మాయి నీవు చుట్టం చూపు కొచ్చినందుకు నీకు కూడా పెట్టింది. చేతులు పొక్కిపోయాయని చెప్పింది, పడండి అందరూ"

"నేను దాని తిండికి అడ్డనుకుంటుందేమో! నామీద, ఇలా అన్నానని అలా అన్నానని పడ్తుంది, దానితిండికి నేను అడ్డలేదు: నాకు పడిచస్తుంది" అంది తిండిపోతు చిన్నక్క!

"నేను ఒక్కరోజు కొచ్చినందుకు నన్ను కూడా కలిపించింది విసరనని చెప్పలేకపోయిందా మేము కాపురాలు చేసుకున్నవాళ్లం; రాత్రి

అందరూ పడుకున్నా మేము పనులు చెయ్యక పోతే గడవదు, కూర్చుంటామంటే ఎలా అంది పెద్దక్క—"

"ఓహో! ఈకోడళ్ళ తప్పులేం కనపడవు: అత్తలే చెడ్డవాళ్లు" అని తమ్ముడు.

ఆరోజు కోపజ్వాలలు హెచ్చి బావగారి నోటీసు కెళ్లేవరకు తగ్గలే!

"మేము మేనత్తలతో పెరిగాంగాని ఇలాంటి ముళ్లెరగం" ఇలాంటి చిన్నచిన్న విసుర్లు తప్పలే! మాట్లాడడం మానేశారుగాని, తిట్టటం మానలేదు. సదా వారినీ వీరినీ అండజేసికొని వారిని తిడ్తున్నట్లు: తిడ్తున్నారు. అంతేకాదు: విమలతో మాట్లాడిన వాళ్లకుకూడా వ్రాయటానికి సిగ్గుకలిగించే మాట లనేవారు.

ఇలా ఇంట్లో నిమిష నిమిషం చీదరి పులు తిట్లు, విసుగులుపడ్తూ, తనతో మాట్లాడేవాళ్ళు కూడా తనవల్ల మాటలు పడవలసి రావటం, వాళ్ళింటికొచ్చిన ముసలమ్మలు "మంచిదానవను కున్నాం అత్తమీద పోట్లాట మొదలెట్టావు?" అని అడగడంవల్ల అత్త ప్రచారం బయటపడే ఆ మాటలు రోజు రోజుకీ విమలను కృంగ దీస్తున్నాయి.

ఆలోచనలతో తల వేడెక్కుతోంది. రోజు రోజుకి పెరిగే కష్టాలను సహించేశక్తి అడుగంటు తూంది. జీవితంమీద విరక్తి కలుగుతూంది; తన చిన్న బిడ్డని అనాధునిచేసి పోవటం ఎంత ఆత్మ వంచన!

ఎవరేపని ఆపినా, సూర్యచంద్రులు వారిపని ఆపరుగదా; కాలం గడుస్తూంది. కాలంతోపాటు కష్టాలుగూడా హెచ్చుతున్నాయి. కేలండరు కాగి తాలు విమలలోని ఆరోగ్య, సౌఖ్యకాంతులులా వెనక్కి పోతున్నాయి!!

హృదయంలోని పౌరుషమనే అగ్నిమీద అత్త గారు తిట్లనెయ్యి పోస్తుంటే అగ్నినుండి కోపం ప్రజ్వరిల్లుతూంది. దానిపొగ నిట్టూర్పుల పేరుతో వెలువడుతూ, ఆమెలోని నిరాశ, అశక్తిని చాటు చున్నాయి. వారిని ప్రతిఘటించాలంటే ఊరివారం దరిచే మాటలు పడడమే! ఈమంట చాలదా హృదయంలో? ఇంకా ఎందుకు? వారిచేమాటలు పడి మంటలనధికం చేయడంకంటే తప్పించు మార్గం అన్వేషించాలి. ఈ నిశ్చయానికి వచ్చిందే గాని, తప్పించేమార్గం కన్పడలేదు. వారితో రాజీగా మాట్లాడింది గాని, మరికొద్ది గర్వంతో వెనుకకు ఐదులు ముందడుగు వేశారు పూర్వపు పందాలో!

కాని ఇవి ఈరోజుల్లో సాగుతాయా? వినోద్ ఇంట్లో ఎన్నాళ్ళని ఉంటాడు? ఎలాగ బైటకి పోవలసినవాడే. ఉద్యోగం దొరకగానే వెళ్ళి పోయాడు బెంగాలు నాగపూరు రైల్వేలో దూరా భారాన ఉన్నాడు. మంచి స్థితిలో ఉన్నాడు.

ఇప్పుడు భార్యమాట వింటాడని విచారిస్తే ప్రయోజనం ఏమిటి?




ఉబ్బసం
శాశ్వతంగా
తిరోముఖం
పట్టుతుంది

పురోహిత్ శ్వాస్‌హారి.
ఉబ్బసమును వెంటనేశమన పరిచి చివరకు దానిని కుదుర్చును. ఇదియొక్కటే బాగా వాడిచూడబడిన శాస్త్రీయమగు (డాక్టర్ల) ఔషధము. వరుసగా గత యిరవై యొనిమిదేండ్ల నుండి పేరుగాంచినది.

పురోహిత్ శ్వాస్‌హారి రు. ౨-8-0 లకు రు. 6-0-0 లకు రు. 10-0-0 లకు. 3 ఔ. 6 ఔ. 12 ఔం సీసాలలో మంచి కెమిస్టుల వద్ద గాని బిగువ తెలిపిన మా ఏజెంట్ల వద్దగాని దొరుకును. డా. పురోహిత్ ఫార్మసి, కొల్హాపూర్ (ఎం. ఎస్. ఎం.)

